





శుక్రవారం 25-4-2026 పేజీలు : 8

## కాళేశ్వరం పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

- మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్

**డోర్నకల్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి:-** డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో మాజీ శాసనసభ సభ్యుడు డీఎస్ రెడ్యానాయక్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు వివాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ "సత్యమేవ జయతే" అనే భావాన్ని ఉటంకిస్తూ, నిజం ఎప్పటికైనా బయటపడుతుందనే విషయాన్ని హైకోర్టు కాలేశ్వరం తీర్పు మరోసారి స్పష్టం చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను తెలంగాణ హైకోర్టు నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు గా మారిందని అభిప్రాయపడ్డారు.ఆ కమిషన్ నివేదికలో వాస్తవాలు లేవని, అది పూర్తిగా తప్పుడు ఆరోపణలపై ఆధారపడి ఉందని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా రూపొందించిన ఆ నివేదికకు ఎలాంటి విలువ లేదని, కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి కీలకమైనదని, ముఖ్యంగా రైతులకు ఇది వరంగా నిలిచిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా విడుదలైన నీరు ద్వారా తెలంగాణ లో బీడు భూములు లేకుండా సస్యశ్యామలమైందని రైతులు రెండు పంటలు..

మిగతా 5లో...

# హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు

### కాళేశ్వరం ప్రాజెక్టు గురించి కల్లబొల్లి కబుర్లు మానుకోండి

- కెసిఆర్ పెళ్లి రోజున వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- -కూలింది కాళేశ్వరం కాదు-కేసీఆర్ పై కాంగ్రెస్ చేసిన కుట్రలు,కుటిల ప్రయత్నాలు నేటితో కూలిపోయాయ్
- -నిర్లజ్జగా,సిగ్గువిడిచి చేసిన అబద్ధపు ప్రచారాలు గోదావరి ప్రవాహంలో కొట్టుకుపోయాయ్
- -సత్యమేవ జయతే.. చివరికి నిజమే గెలిచింది-రాబోయే రోజుల్లో ప్రతిపక్షం కూడా ఉండదు మీకు
- - ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కెసిఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు
- -దళిత మహిళ కుటుంబానికి అండగా నిలిచిన మాజీ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్

**కురవి,ఏప్రిల్,23,(ప్రజా జ్యోతి ) :** పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టేను స్వాగతించిన సత్యవతి రాథోడ్.ఇప్పటికైనా రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేయాలి.తెలంగాణలో పారుతున్న ప్రతి నీటిబొట్టూ కేసీఆర్ గొప్పతనానికి సాక్ష్యం. పండుతున్న ప్రతి పంటా ఆయన అకుంఠిత దీక్షతో చేసిన కృషికి నిదర్శనం మహబూబాబాద్ జిల్లా, కురవి మండలంలోని శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించారు.

2 లో..





## రామచంద్రాపురం మొక్కజొన్న ధాన్యం కొనుగొల్లపై విచారణ చేపడతాం

- సహకార సంఘం జిల్లా అధికారి వెంకటేశ్వరరావు

**బయ్యారం,,ఏప్రిల్ 23. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని రామచంద్రాపురంలో ఏర్పాటు చేసిన సొసైటీ సబ్ సెంటర్ లో మొక్క జొన్న కొనుగోళ్లపై అక్రమాలు జరిగినట్లు కొంతమంది పనిగట్టుకుని రైతులను ఇబ్బందుల గురిచేసే విధంగా రాజకీయ నాయకులు ...

మిగతా 5లో...

# కెసిఆర్ పెళ్లి రోజున వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**-హైకోర్టు తీర్పు రాష్ట్రప్రభుత్వానికి చెంపపెట్టుకాళేశ్వరం ప్రాజెక్టు గురించి కల్లబొల్లి కబుర్లు మానుకోండి**

**-కూలింది కాళేశ్వరం కాదు-కేసీఆర్ పై కాంగ్రెస్ చేసిన కుట్రలు,కుటిల ప్రయత్నాలు నేటితో కూలిపోయాయ్**

**-నిర్లజ్జగా,సిగ్గువిడిచి చేసిన అబద్ధపు ప్రచారాలు గోదావరి ప్రవాహంలో కొట్టుకుపోయాయ్**

**-సత్యమేవ జయతే.. చివరికి నిజమే గెలిచింది-రాబోయే రోజుల్లో ప్రతిపక్షం కూడా ఉండదు మీకు**

**-డోర్నకల్ శాసనసభ్యుడు కూడా ఎక్కడో గాలి మాటలు పరిపాలన చేతకాదు**

**-దోచుకోవడం దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారు**

**- ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కెసిఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు**

**-దళిత మహిళ కుటుంబానికి అండగా నిలిచిన- మాజీ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్**





**కురవి,ఏప్రిల్,23,(ప్రజా జ్యోతి ) :**

పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టేను స్వాగతించిన సత్యవతి రాథోడ్.ఇప్పటికైనా రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేయాలి.తెలంగాణలో పారుతున్న ప్రతి నీటిబొట్టూ కేసీఆర్ గొప్పతనానికి సాక్ష్యం. పండుతున్న ప్రతి పంటా ఆయన అకుంఠిత దీక్షతో చేసిన కృషికి నిదర్శనం మహబూబాబాద్ జిల్లా, కురవి మండలంలోని శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పుణ్య దంపతులుగా నిలిచిన కేసీఆర్ –శోభమ్మ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి,ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...రాజకీయ లబ్ధి కోసం ఒక నాయకుడిని బద్నాం చేయాలని చూస్తే చట్టం ఊరుకోదని ఇప్పటికే సుస్పష్టం.సహజ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కి,ఏకపక్షంగా రూపొందించిన రిపోర్టులకు ఇంక కాలం చెల్లింది.ఇక్కడ గెలిచింది కేసీఆర్ మాత్రమే కాదు;కోట్లాది తెలంగాణ ప్రజల నమ్మకం అన్నారు.సస్యశ్యామలం చేసే బాధ్యత తెలంగాణ రైతాంగానికి వర ప్రధాయిని గతంలో ఎస్ఆర్ఎస్పి కాలువలను తీసుకొచ్చి ఈ ప్రాంతానికి నీటిని ఇస్తామని ఇక్కడ గోదావరి జిల్లాలకు 2003 నుంచి 2014 వరకు కేసీఆర్ వచ్చేవరకు 93 నుంచి మరియు కెసిఆర్ వచ్చేవరకు ఏం జరిగిందో మనం చూసాం అన్ని కాలువలు మరియు సర్కర్ తుమ్మలమొలి జిల్లేడు మొలిచిన ఎండిపోయిన రైతులు దున్నుతున్నారు. పనికిరాకున్నా పోయినాయి మరియు తెలంగాణ ప్రజల అవసరాలు తెలిసినవారు ఒక రైతు బిడ్డ కాబట్టి కెసిఆర్ అద్భుతమైన అయిన ఆలోచనతోనే అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించినారు.100 కాంపోనెంట్లు ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక రిజర్వాయర్లు ఉంటాయి అనేక టెనెల్స్ ఉంటాయి కాలువలు ఉంటాయి అనేక లక్షల ఎకరాల నీళ్లు ఇచ్చినట్టుగా అద్భుతమైన మన ప్రాంతానికి స్వయంగా ఎస్సారెస్పీ కాలువలు మరమ్మత్తులు చేయించి,పంటలకు డోకా లేకుండా నీలిచ్చిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అంతా అద్భుతమైన ప్రాజెక్టు మీద నిందలు వేసి రెండు పిల్లర్లు కూలిపోతే కూలి పోయిందని కూలేశ్వరం అని తప్పుడు ఆలోచనలు ప్రచారం చేసి కమిషన్ వేశారు అన్నారు.మేము ఆ రోజే చెప్పాం ఇది పీసీ ఘోస్ కాదని పీసిసి ఘోషని అని ఇది కాంగ్రెస్ పార్టీ ఏసినటువంటి కమిషన్ కెసిఆర్,హరీష్ రావు ని దోషులుగా నిలబెట్టాలి అని కాళేశ్వరం లో ఏదో అవినీతి జరిగింది అని నిరూపించాలి అని మూడేళ్లు నానా తంతాలు నానా హంగామా కేంద్రంలో ప్రధానమంత్రి కాళ్లు పట్టుకొని అనేక ప్రయత్నాలు చేశారు.కానీ నిజం నిలకడగా ఉంటుంది ధర్మం న్యాయం తప్పకుండా గెలుస్తుంది అని హైకోర్టు తీర్పు మరొక్కసారి రుజువు చేసింది అని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి అని హామీలు ఇచ్చినాయి పక్కన పెట్టి ఎంతసేపు కెసిఆర్ ను బిఆర్ఎస్ ను విమర్శించడమే పనిగా ఇబ్బంది పెట్టడమే పనిగా ప్రజల దృష్టిని మళ్లించడమే పనిగా రెండున్నర ఏళ్లు గడిచిపోయింది. చేతగానితనానికి మీ పనికిమాలిన దొంగ హామీలకు అందులో నుంచి తప్పించుకోవడానికి మీరు చేసిన ప్రయత్నం ఇంకా చాలు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోండి అనేక విషయాలు మీరు బిఆర్ఎస్ పార్టీ మీద కేసీఆర్ చేసే ఆరోపణలు తప్పుడు ఆరోపణలు నిరాధారమైన అని చెప్పి అనేక కోర్టులో న్యాయస్థానాలు ప్రజా సంక్షేమంలో ప్రజలకు సమక్షంలో చెప్పిన మీకు బుద్ధి రాలేదు, నిన్నటికి నిన్న మీ కమీషన్ను వేసుడు తప్పు మీ కమీషన్ను విచారం చేసిన విధానం తప్పు కమిషన్ ఏ నిర్ణయం తీసుకొని వాళ్లని ఇది చేయద్దు అని చెప్పి మరి హైకోర్టు వాళ్ళు ప్రత్యక్షంగా ఇంతకన్నా చెప్పడం కంటే కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటు ఉంటదా... "ఎన్నిసార్లు చెప్పినా దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది" తప్ప మీకు ఇంకా బుద్ధి రాలేదు ఇప్పటికే అర్థమవుతుంది ప్రజలు తిరగబడుతున్నారు. నీ బొంకు మాటలు రలిలిలిమాటలు తప్పుడు మాటలు తప్పుడు ఆరోపణలు తప్పుడు ఆలోచనలు కట్టి పెట్టండి పాలన మీద దృష్టి పెట్టండి సత్యవతి రాథోడ్ ప్రభుత్వంపై మండిపడ్డారు.మిమ్మల్ని నెత్తిన పెట్టుకొని ఆంధ్రజ్యోతిలో ఫైనాన్స్ మినిస్టర్ ఆర్థిక శాఖ మంత్రి భేషికి మీరు బందోబస్తు పెట్టిరు.మీకు సిగ్గు అనిపించట్లే మీకు చిన్న కాంట్రాక్టర్లు చిన్న పాత సర్పంచులక చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వట్లేదు ఫ్రీ రియంబర్స్మెంట్ ఇవ్వట్లేదు. ఆడపిల్లలకు చెప్పినట్టు వంటి మహాలక్ష్మి పథకాన్ని ఇప్పటివరకు అమలు చేయలేదు. 4000 ఉన్న వికలాంగుల పింఛను 6000 చేస్తా అన్న ఇంతవరకు అమల్లోకి రాలేదు 2000 ఉన్న పెన్షన్ 4000 చేస్తా అన్నారు.పదివేలు ఉన్న రైతుబంధును రెండుసార్లు ఎగ కొట్టారు. 15 చేస్తానన్నారు రెంనెళ్లకు మూడు నెలలకు ఒక ఎకరానికి ఇస్తున్నారు మీకు సిగ్గు అనిపించడం లేదా మాట్లాడితే కాళేశ్వరంలో లక్ష కోట్లు రేవంత్ రెడ్డి స్వయంగా బిడ్డని ఇచ్చిన మామ 90 లక్షల కోట్లతో ప్రాజెక్టు లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుంది మాట్లాడే ముందు మీ మామ తో మాట్లాడి బుద్ధి తెచ్చుకొని మాట్లాడితే మంచిది అని ఈ సందర్భంగా చెప్తున్నాను.నిన్న మన డోర్నకల్ శాసనసభ్యుడు కూడా ఎక్కడో గాలి మాటలు పరిపాలన చేతకాదు దోచుకోవడం దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. ఇలాంటోళ్లు కూడా కల్వకుంట్ల కుటుంబం గురించి మాట్లాడుతున్నాడు. రామచంద్రనాయక్ కల్వకుంట్ల కుటుంబం గురించి గానీ కెసిఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు రెండున్నర ఏళ్ళు గడిచిపోయింది డోర్నకల్ ప్రజలు నిన్ను నమ్మి ఓట్లు వేశారు.,నువ్వు ఈ ప్రజలకు ఏం న్యాయం చేసి చేశావో చెప్పాలి ఏందో ఒక్కమాటలో చెప్పు లేకపోతే డోర్నకల్ కు మేమేం చేసామో చెప్తామని డోర్నకల్ ఎమ్మెల్యే పై ధ్వజమెత్తారు.విలేకరుల సమావేశం అనంతరం కురవి గ్రామానికి చెందిన దళిత మహిళ పల్వాయి సావిత్ర కడుపులో క్యాన్సర్ గడ్డ చికిత్స నిమిత్తం కొరకు హైదరాబాద్ తరలిస్తుండగా ఆ బాధ్యతరాలకు తన వంతు సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో ఆప్యాయతగా పలకరించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కొరివి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ లక్ష్మి రాజునాయక్,మాజీ సర్పంచ్ నూతక్కి నరసింహారావు,రాష్ట్ర విద్యార్థి సంఘల నాయకులు గూగులోతు రవినాయక్,మాజీ ఎంపీటీసీ చిన్నం భాస్కర్, మాజీ ఆలయ చైర్మన్ బాదావత్ రాజు నాయక్,వార్డు మెంబర్లు నూతక్కి సాంబయ్య,ఆమెడ మల్లికార్జున్,రాగం వీరభద్రం,తులసి తండా సర్పంచ్ తులసి వీరన్న,మాజీ సర్పంచ్ బోడ శీను,బాదే నాగయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండబోయిన సూరయ్య,ఎస్.కె రంజాన్,దాడిగల రవి,బసవ శీను,మేడి ప్రశాంత్,గజ్జల బిక్షపతి, నిలిగొండ రాజు,రాము,ఆమడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడు ఒత్తిడిని తట్టుకోలేక బాలిక గడ్డి మందు తాగి ఆత్మహత్య

## వరుసకు చెల్లి మైనర్ బాలిక మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్

### ప్రేమ పేరుతో మోసం బెదిరింపులతో విషాదాంతం

**కురవి,ఏప్రిల్ 23:(ప్రజాజ్యోతి)**:కురవి మండలం లో మైనర్ బాలిక మృతికి కారణమైన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు కురవి ఎస్సై గంధ్రాతి సతిష్ తెలిపారు.




కురవి ఎస్సై గంధ్రాతి సతిష్ తెలిపిన వివరాల ప్రకారం,ఈ నెల 14 న ఒక మైనర్ బాలిక గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి అనంతరం చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, ఆమె 18 న చికిత్స పొందుతూ మృతి చెందింది.మరణానికి ముందు ఇచ్చిన వాంగ్మూలంలో బానోత్ కిరణ్ అనే వ్యక్తి కారణమని బాలిక పేర్కొనడంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు బాలికకు బంధువే అయినప్పటికీ,మారుపేర్లతో ఇంస్టాగ్రామ్ ఐడి ద్వారా పరిచయం పెంచుకుని తను మల్లారెడ్డి కాలేజీ విద్యార్థి అని నమ్మించి ప్రేమ పేరుతో ఆమెను వంచించినట్లు తేలింది.కానీ ఇప్పటికే వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్న విషయం దాచిపెట్టినట్లు,నిందితుడు వరుసకు అన్న అవుతాడు అని తెలుసుకున్న తరువాత బాలిక నిందితుడుని దూరం పెట్టేందుకు ప్రయత్నించగా,నిందితుడు తన దగ్గర ఉన్న కాల్ రికార్డింగ్స్ బయటపెడతానని,పరువు తీస్తానని బెదిరించిగా ఒత్తిడిని తట్టుకోలేక బాలిక గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా,నిందితుడు గతంలో కూడా తాను లాయర్ అని చెప్పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి సంబంధించి పోకుసో కేసు లో శిక్ష పడ్డ నిందుతుడు కి హై కోర్ట్ లో బెయిల్ ఇప్పిస్తా అని నిందితుడి తండ్రి నుండి సుమారు 12 లక్షలు రూపాయలు కూడా తీసుకున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి సంబంధించి గోల్డ్ చైన్ స్నాచింగ్ కేసులో నిందుతుడి ప్రమేయం ఉన్నట్లు తేలినది. ప్రస్తుతం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు,కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు కురవి ఎస్సై గంధ్రాతి సతిష్ తెలిపారు.

# ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఆంగ్ల భాష దినోత్సవ వేడుకలు



**మరిపెడ,ఏప్రిల్23(ప్రజాజ్యోతి)**:

అంతర్జాతీయ ఆంగ్ల భాష దినోత్సవం సందర్భంగా మరిపెడ ఉన్నత పాఠశాలలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాపాఠశాలప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో ఆంగ్ల ఉపాధ్యాయులు రామ్మోహన్, దేవుల,నెహ్రూ లను శాలువాలతో సత్కరించారు.ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23న ప్రఖ్యాత ఆంగ్ల నాటక రచయిత విలియం షేక్స్పియర్ జయంతి మరియు వర్ధంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఆంగ్ల భాష అభివృద్ధికి షేక్స్పియర్ చేసిన సేవలను స్మరించుకుంటూ,విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై ఆసక్తి పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తుకు ఆంగ్ల భాష ఎంతో కీలకమని,దానిపై పట్టు సాధించడం ద్వారా ఉన్నత అవకాశాలు సాధ్యమవుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్**



**ప్రజాజ్యోతి పెద్దవంగర ఏప్రిల్ 23:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ.2389, సాధారణ రకానికి రూ.2369గా ధర నిర్ణయించిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. సరైన తేమశాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనపురం వినోద్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు ముద్దసాని రవి, రజిత ధనుంజయ్, సబితా కుమార్, శ్రీనివాస్, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

**ప్రజాజ్యోతి పెద్దవంగర ఏప్రిల్ 23:** మండలంలోని అవుతాపురం ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోత్ భీమా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు సర్కారు పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో చదువుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిరంజీవి, ప్రతిభ, రజిత, అంగన్వాడీ టీచర్లు సంధ్య, మంజుల, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆగ్రహం

**బయ్యారం/,ఏప్రిల్ 23.** ప్రజా జ్యోతి:ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అని ఖర్గే పిలవడంపై బీజేపీ పార్టీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోని చివరి రోజు చెన్నైలో జరిగిన విలేకరుల సమావేశంలో మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అంటూ తీవ్ర ఆరోపణలు చేయడంపై తుమ్మల శ్రీనివాస్ రావు తీవ్రంగా ఖండించారు.ఖర్గే చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని,ఇది కేవలం వ్యక్తిగత అవమానం మాత్రమే కాదని,దేశ ప్రజాస్వామ్య సంస్థలపై జరిగిన దాడి అని అభివర్ణించారు.మల్లికార్జున ఖర్గే బహిరంగ క్షమాపణ చెప్పాలని తుమ్మల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



# మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేయాలి

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు - రామచంద్రు తండా సర్పంచ్ కు ప్రశంసలు**



**ప్రజాజ్యోతి పెద్దవంగర ఏప్రిల్ 23:** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కు బీఆర్ఎస్ సర్పంచులు కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని రామచంద్రు తండా సర్పంచ్ పానుగోత్ కవిత ప్రదీప్ తన సొంత ఖర్చులతో తండాలో రూ. 4 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను గురువారం దయాకర్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ ప్రాథమిక సదుపాయాలు అందేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని చెప్పారు. ప్రజల మౌలిక అవసరాల్లో తాగునీరు అత్యంత ముఖ్యమని అన్నారు. తండాలోని ప్రజలకు నాణ్యమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో సర్పంచ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం పట్ల ఆమెను అభినందించారు. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ప్లాంట్ పరిసరాలను శుభ్రం ఉంచుతూ ఎప్పటికప్పుడు ట్యాంకులను శుద్ధి చేస్తూ, ప్రజలకు మంచినీరు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ లను తండా వాసులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, శ్రీరాం సంజయ్, శ్రీరాం సుధీర్, బాజు దశరథ్, వెంకన్న, చిలుకమ్మ హేమాని, దస్రు, నరేందర్, శ్రీలత సధర్ సింగ్, శ్రీనివాస్, రఘులాల్, గలియా, యాకుబ్, దేవా, రెడ్డి పాల్గొన్నారు.

# భగిరథ మహర్షిని స్పూర్తి గా తీసుకోవాలి

**పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ శర్మ**



**ప్రజాజ్యోతి పెద్దవంగర ఏప్రిల్ 23:** కఠోర తపస్సు, అచంచల సంకల్పంతో గంగా ను భూమికి తీసుకువచ్చిన భగిరథ మహర్షిని ప్రతి ఒక్కరూ స్పూర్తి గా తీసుకోవాలని పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. సగర(ఉప్పర) సంఘం మండల అధ్యక్షుడు దుంపల వేణు సాగర్ ఆధ్వర్యంలో భగిరథ మహర్షి జయంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన లక్ష్యాల సాధనలో ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. భగీరథ మహర్షి చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే పనులు చేయడంలో ఆయన చూపిన సేవాభావం అనుసరించాల్సినదని సూచించారు. ప్రభుత్వం సగరులకు రాజకీయ రంగంలో అవకాశాలు కల్పించాలని, ఆర్థికంగా సామాజికంగా తోడ్పాటును అందించాలని డిమాండ్ చేశారు. సగరుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు చైతన్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, తొర్రూరు డివిజన్ కోశాధికారి కూతురు రవి, నాయకులు కూతురు వెంకటయ్య, కృష్ణయ్య, దేవయ్య, వెంకన్న, మహేష్, సతీష్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# చింత సోమల్లు మృతి పట్ల సంతాపంతెలిపిన

**సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్**




**ప్రజాజ్యోతి పెద్దవంగర, ఏప్రిల్ 23:** మండలం లోని అవుతాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ (జూ×–మీూ) కార్యకర్త చింత నవీన్ తండ్రి చింత సోమల్లు గారు ఈరోజు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ గారు వెంటనే వారి నివాసానికి చేరుకుని, సోమల్లు గారి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న సోమల్లు గారి మరణం అత్యంత బాధాకరమని, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మరియు తాను వ్యక్తిగతంగా నవీన్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింత యాకయ్య, గద్దల యాకయ్య, చింత మహేందర్, చింత మల్లయ్య, గోసంగి బిక్షం తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# గ్రామాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**- సర్పంచ్ బోడ మాంగిని**

**మరిపెడ,ఏప్రిల్23(ప్రజాజ్యోతి):** గ్రామప్రజలసహకారం ఉంటే భూక్యా తండ గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ బోడ మాంగిని శంకర్ నాయక్ పేర్కొన్నారు.గురువారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మాలోత్ తండాలో సీసీ రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ముఖ్యంగా వీధి దీపాల సమస్యలు,మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలు,రోడ్ల అపరిశుభ్రత వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిక్క నాయక్,మాజీ సర్పంచ్ సేవ్య నాయక్,వార్డు సభ్యుడు ధర్మ నాయక్,డీలర్ కిషన్ నాయక్,బోడ శంకర్ నాయక్,పంచాయతీ కార్యదర్శి శరత్‌తో పాటు గ్రామ పెద్దలు,సిబ్బంది గణేష్,బోడి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విద్యాసదస్సు

**టిపిటిఎఫ్**



**మహబూబాబాద్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ పిలుపునిచ్చారు. ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో విద్యాసదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతో పాటు, అనేక సామాజిక సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేస్తుందన్నారు. కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి అందరికీ ఒకే రకమైన, నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని చాలా సంవత్సరాలుగా టిపిటిఎఫ్ ఉద్యమాలు చేస్తుందని వివరించారు. కానీ ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగం పట్ల పూర్తిగా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని గుర్తెరిగి ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయడానికి పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ప్రజాస్వామిక విలువల పునాదిగా ఉండాల్సిన విద్యా విధానంపై, కేజీ నుండి పీజీ వరకు ఉచిత, సమాన విద్య తదితర అంశాలపై చర్చించడానికి రాష్ట్ర విద్యా సదస్సును నిర్వహించడం జరుగుతుందని ఈ విద్యా సదస్సులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్య ప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, కుప్పం సూర్యతేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి తదితరులు పాల్గొన్నారు.

# వెన్నె భరత్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**మరిపెడ,ఏప్రిల్23(ప్రజాజ్యోతి):** మరిపెడ పట్టణానికి చెందిన వెన్నె భరత్ అనారోగ్యంతో ఈ నెల 20న మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మండల నాయకులు అలువాల ఉపేందర్ ప్రజాపతి,భరత్ కుటుంబ సభ్యులను కలుసుకుని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భరత్ మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ,ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని వారికి ఓదార్పు నిచ్చారు. అలాగే భగవంతుడు మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ నిర్మల**



**మరిపెడ,ఏప్రిల్23(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మరిపెడ మండలం వీరారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ నిర్మల తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి కోసం పాఠశాలల్లో అన్నిరకాల సౌకర్యాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొనితమపిల్లలనుప్రభుత్వపాఠశాలల్లోచేర్పించాలనిసూచించారు. విద్యార్థులభవిష్యత్తుమెరుగుపడేలాఉపాధ్యాయులుకృషిచేస్తున్నారనిచెప్పారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలోఉపాధ్యాయులుఆర్. మధు,ఎం. రవి,పి. జానకి,కె. మార్రెడ్డి, వెంకట్,అనిల్ కుమార్,వెంకన్నతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంకర్ టైర్ మాయం



**మరిపెడ,ఏప్రిల్23(ప్రజాజ్యోతి) :** మరిపెడ మండలం వీరారం గ్రామపంచాయతీ పరిధిలో నిలిపి ఉంచిన వాటర్ ట్యాంకర్‌కు చెందిన ఒక టైర్ గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామ అవసరాల నిమిత్తం సమీపంలోని బాల్య తండాకు చెందిన ట్రాక్టర్ ట్యాంకర్‌ను ఇటీవల వీరారం గ్రామానికి తీసుకువచ్చారు. గ్రామంలో జరిగిన దశదిన కార్యక్రమాల సందర్భంగా ట్యాంకర్‌ను వినియోగించారు. అనంతరం ట్యాంకర్‌ను గ్రామ శివారులోని కలిమికుంట చెరువు సమీపంలో నిలిపి ఉంచారు. అయితే కొద్ది రోజుల తరువాత ట్యాంకర్‌ను పరిశీలించగా ఒక పక్క టైర్ కనిపించకపోవడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ ప్రతినిధులు గమనించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు వీరారం గ్రామపంచాయతీ కారోబార్ ఎర్పుల రవి తెలిపారు.

# తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు

**- టీఎస్ యుటిఎఫ్ పిలుపు**




**మరిపెడ,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** యు.టి.ఎఫ్ సంఘంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను ఉపాధ్యాయులు నమ్మవద్దని టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల శాఖ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడు జి. లింగానాయక్,ప్రధాన కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. ఒక ఉపాధ్యాయ సంఘం తీరు అత్యంత అభ్యంతరకరంగా ఉందని ఆరోపించారు. ఒకే సంఘానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు ఒకేచోట జనగణన విధుల్లో అవకాశం కల్పించడం వల్లే సమస్య తలెత్తిందని,దీనిని ఎస్‌జిటి ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా చిత్రీకరించడం సరైంది కాదని టీఎస్ యుటిఎఫ్ స్పష్టం చేసింది. కొందరు వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘాలను అడ్డుపెట్టుకోవడం సరికాదని హితవు పలికారు. సంఘం అనేది ఒకటి లేదా ఇద్దరు వ్యక్తుల ప్రయోజనాల కోసం పనిచేసేది కాదని, అందరి సంక్షేమం కోసం పని చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. స్వార్థపూరిత నిర్ణయాలు తీసుకోవడం విచారకరమని,సమస్యను ముందుగానే అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోవడంతో గతంలో పత్రికా ప్రకటన ఇవ్వాల్సి వచ్చిందని తెలిపారు. వాస్తవాలను పక్కనబెట్టి తప్పుడు సమాచారంతో ఉపాధ్యాయులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను టీఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఇలాంటి ప్రచారాలను గమనించి,పారదర్శకత కోసం సంఘం చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలని కోరారు. యు.టి.ఎఫ్ ఒక నిబద్ధత గల సంఘమని అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జనార్ధన చారి,మండల ఉపాధ్యక్షులు కళ్యాణి, కోశాధికారి యాకయ్య,సోమ్లా నాయక్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మొబైల్ డిజిటల్ ఎక్స్‌రే ద్వారా టీబీ నిర్ధారణ శిబిరాలు ప్రారంభం



**మరిపెడ,ఏప్రిల్33(ప్రజాజ్యోతి):** టీబీ ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో మొబైల్ డిజిటల్ ఎక్స్‌రే వాహనం ద్వారా ఉచిత టీబీ నిర్ధారణ శిబిరాలను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ గుగులోతు రవి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టీబీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి పూర్తి స్థాయి చికిత్స అందించడమే ఈ శిబిరాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో కూడిన డిజిటల్ ఎక్స్‌రే సదుపాయం ఉన్న ఈ మొబైల్ వాహనం మరిపెడ,ఎల్లంపేట, తాళ్లవుకల్,వీరారం గ్రామాల్లో నాలుగు రోజుల పాటు సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. రెండు వారాలకు పైగా దగ్గు,సాయంత్రం వేళల్లో జ్వరం,ఆకలి తగ్గడం,బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే శిబిరానికి వచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. టీబీ నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచితంగా మందులు,పౌష్టికాహారం కోసం ఆర్థిక సహాయం కూడా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ,టీబీ సూపర్వైజర్ ఆచార్యులు,ఎక్స్‌రే టెక్నీషియన్ విజయకుమార్,ఏఎన్ఎం అశ్విని,ఆశా కార్యకర్తలు లలిత, జ్యోతి,మంగమ్మ, శ్రీజ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాళేశ్వరం పై హైకోర్టు తీర్పు - కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

**- మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్**



**డోర్నకల్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి:-**
డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో మాజీ శాసనసభ సభ్యుడు డీఎస్ రెడ్యానాయక్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు వివాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ “సత్యమేవ జయతే” అనే భావాన్ని ఉటంకిస్తూ, నిజం ఎప్పటికైనా బయటపడుతుందనే విషయాన్ని హైకోర్టు కాలేశ్వరం తీర్పు మరోసారి స్పష్టం చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను తెలంగాణ హైకోర్టు నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు గా మారిందని అభిప్రాయపడ్డారు.ఆ కమిషన్ నివేదికలో వాస్తవాలు లేవని, అది పూర్తిగా తప్పుడు ఆరోపణలపై ఆధారపడి ఉందని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా రూపొందించిన ఆ నివేదికకు ఎలాంటి విలువ లేదని, కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి కీలకమైనదని, ముఖ్యంగా రైతులకు ఇది వరంగా నిలిచిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా విడుదలైన నీరు ద్వారా తెలంగాణ లో బీడు భూములు లేకుండా సస్యశ్యామలమైందని రైతులు రెండు పంటలు పండించుకుంటున్నారని గుర్తు చేశారు అలాంటి ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేపట్టిందని ఆరోపించారు. అయితే హైకోర్టు తీర్పుతో ఆ ప్రచారం అంతా అబద్ధమని బయటపడిందన్నారు.న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని, ఈ తీర్పు అదే విషయాన్ని మరోసారి రుజువు చేసిందని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రెస్ మీట్లు నిర్వహిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన ఆరోపణల అసలు నిజాలు ప్రజలకు తెలియజేస్తున్నామని వెల్లడించారు.ప్రజల్లో అవగాహన పెంచడం, నిజాలను చేరవేయడం తమ పార్టీ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇదే దిశగా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మాజీ మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, సొసైటీ మాజీ చైర్మన్ బిక్ష రెడ్డి, పాండు నాయక్, వార్డు కౌన్సిలర్ బోరగల శరత్, రాము, కిరణ్, రమేష్, కొత్త వీరన్న, యశోదర్, మంగీలాల్, రహీం పాషా, మంద వీరయ్య, రాజేష్, మధు, కొత్త కుమార్, చంటి, గౌస్, హుస్సేన్, కృష్ణ, రాంబాబు, పచ్చిపాల మల్లేశం, అజిత్ మియా, మారబోయిన రాంబద్రం, కోటి, నబి తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లపై విచారణ చేపడతాం

**-సహకార సంఘం జిల్లా అధికారి వెంకటేశ్వరరావు**



**బయ్యారం,,ఏప్రిల్ 23. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని రామచంద్రాపురంలో ఏర్పాటు చేసిన సొసైటీ సబ్ సెంటర్ లో మొక్క జొన్న కొనుగోళ్లపై అక్రమాలు జరిగినట్లు కొంతమంది పనిగట్టుకుని రైతులను ఇబ్బందుల గురిచేసే విధంగా రాజకీయ నాయకులు సబ్ సెంటర్ ఎత్తివేసే విధంగా కుట్రలు చేస్తున్నారంటూ ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరుగలేదంటూ రైతుల ధాన్యం సాగు చేసిన వారిని వ్యవసాయ శాఖ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకొని,కొనుగోలు కేంద్రంలో రైతుల డిజిటల్ సేవా ద్వారానే మార్క్ ఫెడ్ ద్వారా ధాన్యం విక్రయాలు చేపడుతున్నట్లు గ్రామ రైతులు సొసైటీ సీఈఓ కు గురువారం వినతి పత్రం అందించినట్లు గ్రామ సర్పంచ్ వనిత మంగీలాల్, ఉప సర్పంచ్ తొట్టి కృష్ణ తెలిపారు.ధీనిపై జిల్లా సహకార సంఘం అధికారి వెంకటేశ్వరరావు ను వివరణ కోరగా మొక్కజొన్న కొనుగోలుపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టి అక్రమాలు నిర్ధారణ జరిగితే మొదటగా సొసైటీ సీఈవో పై,ఇతర సిబ్బంది పైచర్యలు తీసుకుంటామని,జిల్లా సహకార సంఘం అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల కోసం ఏర్పాటు చేసినవి అని దళారులు అందులో ధాన్యం పోసినట్లు విక్రయాలు జరిపినట్లు మా దృష్టికి రాలేదన్నారు.రైతులధాన్యం ఆన్లైన్ ద్వారానే కొనుగోలు,పేమెంట్లు జరుగుతాయని ఎక్కడ కూడా దళారులు పెద్ద ఎత్తున లారీల కొద్దీ మోసం చేసే ఆస్కారం ఉండదని అన్నారు.దీనిపై మార్క్ ఫెడ్ జిల్లా అధికారి శ్యామ్ ని వివరణ కోరగా కొన్ని మీడియాలలో రామచంద్రాపురం సొసైటీ సబ్ సెంటర్లో 21 లారీల ధాన్యం కొనుగోలు అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చినట్టు మా దృష్టికి వచ్చిందని దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి సంబంధిత అధికారులు నివేదిక తయారుచేసి కలెక్టర్ కు అందివ్వనున్నట్లు తెలిపారు.దీనిపై రామచంద్రపురం గ్రామ రైతులు కొనుగోలు సెంటర్లో రాజకీయ కక్షతోనే కొనుగోలు సెంటర్ ని ఎత్తివేసే కుట్రలు జరుగుతున్నాయని,కొనుగోలు కేంద్రం ఇక్కడ లేకుండా ఉంటే దళారులు సంబంధిత రాజకీయ నాయకులు రైతులను ఇబ్బందుల గురి చేసే ఆస్కారం ఉందని,రైతులకు న్యాయం చేయాలని సొసైటీ సీఈవోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ చేతులమీదుగా కఠిన సేవా పథకాన్ని అందుకున్న సీఐ రవీందర్



**బయ్యారం,ఏప్రిల్ 23. ప్రజా జ్యోతి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను ప్రకటించిన కఠిన సేవా పథకానికి గార్ల బయ్యారం సీఐ లోడిగ రవీందర్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ డా.శబరీష్ చేతుల మీదుగా కఠిన సేవా పథకాన్ని గురువారం అందుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ సీఐ రవీందర్ ని ప్రత్యేకంగా అభినందించారు.విధి నిర్వహణలో క్రమశిక్షణ,నిబద్ధతతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలను అందిస్తున్నందుకు సీఐ రవీందర్ ని ప్రశంసించారు.నేర నియంత్రణ,ప్రజల సమస్యల పరిష్కారం,శాంతి భద్రతల పరిరక్షణలో చూపుతున్న కృషి ప్రశంసనీయం అని కొనియాడారు.ఇకముందు కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిస్తూ ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం

**- ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి**

**మరిపెడలో మహిళా సాధికారతకు మరో ముందడుగు**



**మరిపెడ,ఏప్రిల్23(ప్రజాజ్యోతి):**
:మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని గాలివారిగూడెం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్వయం సహాయక సంఘం భవనానికి గురువారం ఆయన సర్పంచ్ నారెడ్డి కవితతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలు పొదుపుఅలవాటుపెంపొందించుకోవడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నదని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ అజయ్, గ్రామ కార్యదర్శి ముజాఫర్, ఉపసర్పంచ్ ఎల్లయ్య,స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గా గుగులోత్ స్వరూప

**బయ్యారం,ఏప్రిల్ 23. ప్రజా జ్యోతిః**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారం గ్రామంలోని ఎంపీయుపిఎస్ పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీని సింగారం గ్రామ సర్పంచ్ సరస్వతి రాందాస్ నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్,పాఠశాల కమిటీ సభ్యుల అధ్యరంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీ కీ అమ్మ భగవాన్ గ్రామ సమాఖ్య కార్యదర్శి గుగులోత్ స్వరూపను చైర్మన్ గా నియమించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,ఉప సర్పంచ్ చుంచు మమతా,వార్డు సభ్యులు చెరుకుపల్లి మనీషా,బాధవత్ లల్యా నాయక్,గుగులోత్ అనూష,గుగులోత్ భద్రు నాయక్,సపవత్ అనిత,గ్రామ నాయకులు చెరుకుపల్లిరవి,గుగులోత్అమర్సింగ్,మహేష్,సంతోష్,సురేష్,సుధాకర్, బాలరాజు,వంశీ,అనూష తదితరులు పాల్గొన్నారు.



# అటవీ శాఖ అధికారిని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

**-ఎస్ఐ తిరుపతి**

**బయ్యారం,,ఏప్రిల్ 23. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలశీ రెడ్యాతండా గ్రామానికి చెందిన బానోత్ అక్షయ్ రవి రాథోడ్ (43) అనే వ్యక్తి అటవీ శాఖ అధికారిని ఫోన్ ద్వారా బెదిరించిన ఘటనలో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. వారం రోజుల క్రితం బయ్యారం ఎఫ్ఆర్ఓ సువర్చల రెడ్డి కి కాల్ చేసి ధర్మాపురం వద్ద టెంపుల్ నిర్మాణాన్ని ఆపవద్దని హెచ్చరించాడని వాట్సాప్ గ్రూపుల్లో అధికారులపై అసభ్యకర పదజాలంతో బెదిరింపు సందేశాలు పోస్ట్ చేసినట్లుఫిర్యాదు అందగా కేసు నమోదు చేసి హైదరాబాద్‌లో ఉన్న నిందితుడిని గురువారం బయ్యారం పోలీసులు అదుపులోకి తీసుకుని మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు బయ్యారం ఎస్ఐ కే.తిరుపతి తెలిపారు.ఇదేవిధంగా బయ్యారం మండలంలో ప్రజాప్రతినిధులను,కాంట్రాక్టర్లను,ఉద్యోగస్తులపై,ఇతరులపై అనుచిత వ్యాఖ్యలు పోస్టులు పెట్టె వారిపై కూడా కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని బయ్యారం ఎస్ఐ తెలిపారు.